# "ఆ గ ది లో నే"

శ్రీ మ తి యు. స త్య బా ల సు శీ లా దే వి గా రు

"పిన్నమ్మకొడుకు విమల్ బొమ్మలాక్కోగానే మాతృసమక్షంలో తీర్పుకోరడానికి అమలా పరుగెత్తిందాగదిలోకే." "మొన్న ఈలాగే అరుస్తూ పరిగెత్తివస్తే చూడమ్మా! ఇక్కడ నొప్పికాదూ!అని అమ్మ చూపించగానే అల్లరంతా మానేసి తనచిన్నిచేతుల్తో అమె ఫాలభాగమంటి నొప్పా అమ్మా! ఇక్కడా! అంటూ గదినాలుగువేపులాచూస్తూ కాస్సేపు నిలబడి మెల్లగా బయటికొచ్చేసిందా గదిలోంచే." "మొదటిసారి అమ్మవొళ్లో చెల్లినిచూసి బెదిరిచూస్తూ వెనక్కుతగ్గిందాగదిలోంచే." "చెల్లి పరిచయమయ్యాక గంటలకొద్దీకబుర్లు చెప్పుకొంటూ చెల్లిచిన్నకాళ్లూ, బుల్లిచేతులూ, చిట్టిబొజ్జా, ముద్దులాడిందాగదిలోనె." "తన ఏడురోజులచెల్లికోసం ఏడుస్తోన్న అమ్మను చెల్లేదమ్మాఅంటూ. కుమ్మేస్తూంటే చెల్లి దేవుడిదగ్గరకెళ్లిందమ్మా అని కళ్లుతుడుచుకుంటూవచ్చినతండ్రికి ఎత్తుకోమని చేతులందించిందాగదిలోనే." "తరువాతమూడురోజులకునిద్రబోతూన్న అమ్మచుట్టూ నాన్న, అత్త, పిన్ని అంతా ఏడుస్తోంటే తాను అమాయకంగా, ఆత్రంగా చూస్తూ దూరంగానుంచుందాగది లోనె." "అందరూగోలగాఏడుస్తోంటె అమ్మను పూలరథంలోపెట్టి తీసికెళ్లినదృశ్యం చెమ్మగిల్లిన పెద్దకళ్లతో నిశ్చలంగా చూసిందా గదిలోంచే. "అమ్మ పడుకున్న మంచంమీదపడి దొర్లుతూ అమ్మేదత్తా! అని కళ్లునులుపుకుంటూఅడిగితే అత్తవచ్చి కొంగుతోకళ్లొత్తుకుంటూ బలంన్నెత్తికెళ్లిందాగదిలోంచే." "ఇప్పుడు అపరిమితవేగంతో పరిగెత్తివచ్చిన తన పాదద్వయాన్ని హృదయవిదారకశూన్యదృశ్యం, హఠాత్తుగబంధించేసిందాగదిలోనే." "గుక్కత్రిప్పుకోలేనంత బరువుగాతెచ్చిన విమల్ మీద చాడీలన్నీ గాలికెగిరిపోయి రిక్తహృదయం శూన్యమందిరాన్ని ప్రతిఘటించిందాగదిలోనే."

"అమ్మేదీ అని ఏడుపుమొగంపెట్టి బరువుగా అడుగువేసుకొంటూ ఇల్లంతావెతికొచ్చేసి అందరూ అలసి నిద్రబోతూన్న ఆమధ్యాహ్నకాలంలో, నేలమీద బోర్లపరుండి ఏడ్చిఏడ్చి నిద్రించిందాగదిలోనే." "సాయంత్రానికి, నిప్పుసెగ జిమ్ముతూన్న అమలాశరీరాన్ని అత్తవచ్చి బాధాకలితమైన నిట్టూర్పుతో మంచంమీద చేర్చిందాగదిలోనే."

"మర్నాడు తీవ్రజ్వరంతో అమ్మేదీఅని పలవరిస్తూన్న అమలాను శిథిలహృదయంతో వస్తుందమ్మా అని తండ్రి ఓదార్చిందాగదిలోనే. "అమ్మేదీ"అన్వేషణవనాదం ప్రతిధ్వనించిన నిశ్శబ్దనిశీథంలో, నిశ్చలంగా జాలిచూపులు విదరాలుస్తోన్న నేత్రాలు, బ్రహ్మత్వమందిన యోగినివలె శాశ్వతకాలమునకు ముకుళించిన అమలాపవిత్రశరీరమున్నదాగదిలోనే."

"సుందరమందహాసం విరజిమ్ముతూండే అమలాయోగిని చిన్నిపెదవులు జపించిన అమ్మేదీ యను పావనమంత్రము సర్వకాలముకు వినబడకుండబోయినదాగదిలోనే."

అహా! ఆగృహమేధి కెంతహృదయవిదారకదృశ్య మాగది?